ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మే 19, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## కాళేశ్వరంలో సరస్వతి ఘాట్ వద్ద పుష్కర స్నానానికి తరలివచ్చిన భక్తులు

మహబూబాబాద్ - న్యూస్‌టుడే, కాళేశ్వరం: సరస్వతి పుష్కరాల్లో నాలుగో రోజైన ఆదివారం భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ పుష్కరిణి జనంతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు పరవశించారు.

2లో

## ఉగ్రకుట్ర భగ్నం

- హైదరాబాద్‌లో డమ్మీ బ్లాస్ట్‌లకు కుట్ర..ఇద్దరు ఐసిస్ సానుభూతిపరుల అరెస్ట్
- విజయనగరంలో ఒకరు, హైదరాబాద్‌లో మరొకరు అదుపులోకి..
- తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్,ఏపీ పోలీసుల జాయింట్ ఆపరేషన్
- పేలుళ్ల కోసం ప్రయోగాలు చేసేందుకు కెమికల్స్ కొన్ననిందితులు



హైదరాబాద్/విజయనగరం తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్, ఏపీ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌తో ఉగ్రకుట్రను భగ్నం చేశారు.

3లో

# సచివాయంలో చక్కనమ్మలు



- సచివాలయాన్ని సందర్శించిన 107 దేశాల పోటీదారులు
- తెలంగాణ తల్లికి పుష్పార్చన.. రాష్ట్ర పథకాలపై డ్రోన్‌షో వీక్షణ
- అంతకు ముందు కమాండ్ కంట్రోల్ సెంటర్ సందర్శన
- సచివాలయం ముందు సుందరీమణులు

హైదరాబాద్: రాజధానిలోని హుస్సేన్‌సాగర్ ఎదురుగా రాష్ట్ర పరిపాలన సౌధం.. ఆదివారం సాయంత్రం.. చిరుజల్లులతో కురిసిన వర్షం కాసేపటికి ఆగడంతో ఆహ్లాదకరంగా మారిన వాతావరణం.. ఈ సమయంలో సచివాలయంలో అడుగుపెట్టిన ప్రపంచదేశాల సుందరీమణులు 2 గంటలపాటు సందడి చేశారు. ఫొటోషూట్‌లో 'తెలంగాణ జరూర్ ఆనా' అంటూ నినదించారు. తెలంగాణ తల్లికి పుష్పార్చన చేశారు. తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించిన డ్రోన్‌షోను వీక్షించి అబ్బురపడ్డారు. ప్రత్యేక బస్సుల్లో 5.40 గంటలకు సచివాలయానికి చేరుకున్న మిస్‌వరల్డ్ పోటీదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఘనస్వాగతం పలికింది. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వారిని స్వాగతించారు. సచివాలయ భవనం ఎదురుగా ఏర్పాటుచేసిన వేదికపైకి ఎక్కి అభివాదం చేశారు. అందెశ్రీ రాసిన రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని వినిపిస్తుండగా

- మిగతా 2వ పేజీలో

## హరిత హైడ్రోజన్.. కాలుష్యానికి సొల్యూషన్

- కాలుష్యంతో దేశంలోని 10 నగరాల్లో ఏటా 30,000 మరణాలు
- గ్రీన్ హైడ్రోజనే దీనికి పరిష్కారం
- విద్యుత్తుకు మంచి ప్రత్యామ్నాయం
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిర్వహణ ఖర్చులు ఎక్కువే
- భవిష్యత్తులో తగ్గే అవకాశం




వేగంగా జరుగుతున్న పట్టణీకరణ కారణంగా 2050 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రతి 10 మందిలో ఏడుగురు నగరాల్లో నివసిస్తారని అంచనా. పట్టణాలు వృద్ధి చెందడం ట్రాఫిక్ రద్దీ, వాయు కాలుష్యం వంటి సవాళ్లు వస్తాయి. ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగా ప్రస్తుతం విద్యుత్ వాహనాల వినియోగం కనిపిస్తోంది.

3లో



## గమ్యం చేరని నిఘానేత్రం

విఫలమైన పీఎస్ఎల్‌వీ-సీ61 ప్రయోగం.. కక్ష్యలోకి చేరని ఈఓఎస్-09 ఉపగ్రహం

శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎస్ఎల్‌వీ-సీ61 ప్రయోగం లక్ష్యాన్ని సాధించకుండానే అర్ధాంతరంగా ముగిసింది.



# ఘోర అగ్నిప్రమాదం

# 17 మంది బలి

### పాతబస్తీలోని గుల్జార్‌హౌస్‌లో పెను విషాదం

### మృతుల్లో 8 మంది చిన్నారులు

- అందరూ బంధువులే..
- భవనంలో షార్ట్ సర్క్యూట్, ఉడ్ పార్టీషన్ గదులతో మంటల వ్యాప్తి.. పొగ పీల్చడం వల్లే ఎక్కువ మంది మృతి
- ఇరుకు మార్గాలు, మెట్ల మార్గానికి తాళంతో లోపల ఇరుక్కుపోయిన కుటుంబం.. లోపలన్నీ విషాద దృశ్యాలే
- పిల్లలను కాపాడటానికి యత్నించిన మహిళలు.. వారిని హత్తుకొని అపస్మారక స్థితిలో కనిపించిన వైనం
- రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల చొప్పున, కేంద్రం రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన

హైదరాబాద్/దూద్‌బౌలి: అది హైదరాబాద్ పాతబస్తీలోని ఓ భవనం. ముందు దుకాణాలు ఉంటే, వెనుక అంతస్తుల్లో ఇళ్లు ఉన్నాయి. తెల్లవారుజామున అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ చోటుచేసుకుంది. దీంతో మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మొదటి, రెండో అంతస్తుల్లోకి దట్టమైన పొగ, మంటలు విస్తరించాయి. గ్రౌండ్, మొదటి, రెండో అంతస్తులో నిద్రిస్తున్న 23 మందిని చుట్టుముట్టాయి. మంటల తీవ్రతతో పాటు పొగ పీల్చడంతో అపస్మారక స్థితికి చేరుకున్న

- మిగతా 2వ పేజీలో



## మందు బాబులకు బిగ్‌షాక్..

### తెలంగాణలో మద్యం ధరలు పెంపు

హైదరాబాద్: తెలంగాణలో మందుబాబులకు బిగ్ షాక్ తగిలింది. మద్యం ధరలను ప్రభుత్వం భారీగా పెంచేసింది.

2లో

## పోడులోనూ సిరులు!

- ఇందిరా సౌర గిరి జల వికాస పథకాన్ని నేడు ప్రారంభించనున్న సీఎం





# పోడులోనూ సిరులు!

హైదరాబాద్: రాష్ట్రంలో పోడు భూములను వ్యవసాయ యోగ్యంగా తీర్చిదిద్ది, మెరుగైన ఉత్పాదకత సాధించేలా ప్రభుత్వం ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని అమలు చేయబోతోంది. తద్వారా గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని భావిస్తోంది. ఇందుకోసం రానున్న ఐదేళ్లలో రూ.12,600 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ పథకాన్ని సోమవారం (ఈ నెల 19న) నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటీడీఏ పరిధిలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టం కింద 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణానికి (2.30 లక్షల మంది ఎస్టీ రైతులకు) పోడుపట్టాలు మంజూరయ్యాయి. ఇందులో విద్యుత్తు సౌకర్యం లేని 6 లక్షల ఎకరాలకు ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. గిరిజన రైతుకు రెండున్నర ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉంటే సింగిల్ యూనిట్, అంతకు తక్కువగా ఉంటే.. సమీప రైతులను కలిపి బోర్‌వెల్ యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాదికి పథకం అమలు కార్యాచరణను గిరిజన సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) ఖరారు చేసింది. ఈ నెల 25 వరకు మండలాల వారీగా అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించి, జూన్ 10 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన, భూగర్భ జలాల సర్వే తదితర పనుల్ని గిరిజన సంక్షేమశాఖ చేపడుతుంది. జూన్ 25 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు భూముల అభివృద్ధి, బోరుబావుల తవ్వకం, సోలార్ పంపుసెట్ల ఏర్పాటు తదితర పనుల్ని పూర్తి చేస్తారు. తొలి ఏడాదికి 10 వేల మంది రైతులకు చెందిన 27,184 ఎకరాలను సాగులోకి తీసుకువచ్చేందుకు దాదాపు రూ.600 కోట్లు ఖర్చుచేయనున్నారు.

## కాళేశ్వరంలో సరస్వతి ఘాట్ వద్ద పుష్కర స్నానానికి తరలివచ్చిన భక్తులు



దాదాపు 1.70 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించి.. శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామివార్లను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు సరస్వతి తీరం వెంట సైకత లింగాలు ఏర్పాటు చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చీర, సారె సమర్పించి నదిలో దీపాలు వదిలారు. ముత్తయిదువులకు వాయినాలిచ్చి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం సమయంలో నదీతీరాన సరస్వతి విగ్రహం ముందు నిర్వహించిన మహాహారతి క్రతువును చూసి భక్తులు పరవశించిపోయారు. పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి పుష్కరస్నానం చేసి ఆలయ దర్శనం చేసుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీసుధ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సినీనటుడు రాజేంద్రప్రసాద్ పుణ్యస్నానం ఆచరించి స్వామివారికి మొక్కులు చెల్లించారు. పుష్కర స్నానాలు చేసిన భక్తులు శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి సన్నిధానానికి చేరుకున్నారు. దైవదర్శనం కోసం క్యూలైన్లలో బారులు తీరి గంటల తరబడి నిరీక్షించారు. ఒత్తిడి, ఉక్కపోతతో ఒక చిన్నారి అస్వస్థతకు గురైంది. భక్తుల విహంగ వీక్షణం కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన హెలికాప్టర్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ కొద్ది నిమిషాల పాటు జాయ్‌రైడ్ చేశారు.








# ఘోర అగ్నిప్రమాదం
# 17 మంది బలి

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు కుటుంబాలకు చెందిన 8 మంది చిన్నారులు సహా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. నలుగుర్ని అగ్నిమాపక సిబ్బంది కాపాడగా.. మంటల్ని తొలుత గమనించిన ఇద్దరు మహిళలు బయటకు పరుగులు తీసి ప్రాణాలు దక్కించుకున్నారు. మృతుల్లో కొందరికి కాలిన గాయాలయ్యాయి. ఆదివారం ఉదయం 5.30%-%6.00 గంటల సమయంలో చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో ఈ ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నగర చరిత్రలో ఒకే అగ్ని ప్రమాదంలో ఇంత మంది చనిపోవడం, అంతా బంధువులే కావడం ఇదే తొలిసారి.

**అంతా బంధువులే...**

రాజస్థాన్‌కు చెందిన అన్నదమ్ములు ప్రహ్లాద్ మోడీ, రాజేందర్ మోడీ, బంకట్ మోడీ, దేవనాథ్ మోడీ, సునీల్ మోడీ ఏళ్ల క్రితం నగరానికి వలసవచ్చి బంగారం, వెండి, ముత్యాల వ్యాపారం చేస్తున్నారు. ప్రహ్లాద్ మోడీ, రాజేందర్ మోడీ, బంకట్ మోడీ తమ కుటుంబాలతో గుల్జార్ హౌస్‌లోని చార్మినార్ రోడ్డులో ఉన్న భవనంలో నివసిస్తున్నారు. దీని ముందు భాగంలో శ్రీకృష్ణ పెరల్స్, మోడీ పెరల్స్ పేరుతో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. సునీల్ మోడీ అత్తాపూర్, దేవనాథ్ మోడీ హిమాయత్ నగర్‌లో ఉంటున్నారు.

గుల్జార్ హౌస్‌లోని దుకాణాల (జీ ప్లస్ వన్) వెనుక ఉన్న రెండు అంతస్తుల భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో గోదాములు, షాపులు, కారా?నాలు ఉండగా..మొదటి, రెండో అంతస్తుల్లో ప్రహ్లాద్, రాజేందర్, బంకట్ కుటుంబాలు ఉంటున్నాయి. రాజస్తాన్‌లో ఉండే సునీల్ బంధువులు వేసవి సెలవులు కావడంతో అత్తాపూర్‌కు వచ్చారు. వారాంతం నేపథ్యంలో శనివారం కొందరు బంధువులు గుల్జార్ హౌస్‌లోని ముగ్గురు అన్నదమ్ముల ఇళ్లకు వచ్చారు. ఇలా మొత్తం 23 మంది ఆ భవనంలో శనివారం రాత్రి నిద్రపోయారు.

**మీటర్ వద్ద మొదలైన మంటలు**

ఈ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కరెంట్ మీటర్లతో పాటు సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కూడా కొన్ని రోజులుగా నిప్పు రవ్వలు ఎగిసిపడుతున్నాయి. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కరెంట్ మీటర్ల వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో అక్కడ మొదలైన మంటలు మొదటి, రెండో అంతస్తులకు విస్తరించాయి. మంటలకు ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న ఏసీ కంప్రెషర్ పేలడంతో అగ్ని కీలలు మరింత ఎగిశాయి. ఉదయం సుమారు 6.15 గంటల సమయంలో వీటిని గుర్తించిన గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఇద్దరు



మహిళలు బయటకు పరిగెత్తుకుంటూ వచ్చారు. మంటలు అంటుకున్న విషయాన్ని అక్కడి వారికి చెప్పారు. ఉదయం 6.16 గంటలకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందింది. 6.20 గంటలకు మొఘల్‌పుర నుంచి మొదటి ఫైర్ ఇంజన్ ఆ ప్రాంతానికి చేరుకుంది. అదే సమయంలో మక్కా మసీదులో ప్రార్థనలు ముగించుకుని బయటకు వచ్చిన ఐదుగురు యువకులు ఈ భవనం వద్దకు చేరుకురు. అప్పటికే మంటలు, దట్టమైన పొగ ఆ భవనాన్ని చుట్టేశాయి.

రోడ్డు పైన ఉన్న ఇద్దరు మహిళలు భవనంలో తమ కుటుంబీకులు ఉన్నారని, వారిని కాపాడాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. దీంతో అగ్నిమాపక శాఖ అధికారులతో పాటు ఐదుగురు యువకులూ ఇంట్లోకి వెళ్లే మార్గాల కోసం అన్వేషించారు.

**భవనానికి 3 అడుగులు, 1 అడుగు మార్గాలే..**

మోడీ కుటుంబాలు నివసించే ఈ భవనం ముందు రోడ్డు వైపు శ్రీకృష్ణ, మోడీ పెరల్స్‌తో పాటు ఇతర దుకాణాలు ఉన్నాయి. వెనుక వైపు ఉన్న నివాస భవనంలోకి వెళ్లడానికి ఓ చోట మూడు అడుగులు, మరోచోట అడుగు వెడల్పుతో ఉన్న మార్గాలే ఉన్నాయి. భవనం గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి, రెండో అంతస్తులకు వెళ్లడానికి కేవలం రెండున్నర అడుగుల వెడల్పుతో ఉన్న ఒకే ఒక్క మెట్లగది (స్టెయిర్ కేస్) ఉంది. మూడు అడుగుల వెడల్పు మార్గం ఉత్తర దిక్కున ఉండగా.. ఈ మెట్లు దక్షిణ దిక్కున ఉన్నాయి. దీంతో వ్యాపించిన మంటలు, పొగలో ఆ మెట్ల వద్దకు చేరుకోవడం సాధ్యం కాలేదు. భవనంలో ఎక్కువగా వుడ్ (చెక్క) పార్టీషన్‌తో ఉన్న గదులు ఎక్కువగా ఉండటం మంటలు త్వరగా వ్యాపించడానికి కారణమైంది.

**గోడలకు రంధ్రాలు చేసి లోపలకు..**

పక్కన ఉన్న మరో భవనం మొదటి అంతస్తుకు చేరిన యువకులు, అగ్నిమాపక శాఖ అధికారులు అక్కడ ఉన్న, ఈ భవనంలోని మరో గోడకు రంధ్రాలు చేసి ఇంట్లోకి నీళ్లు చిమ్మారు. మంటలు కొద్దిగా అదుపులోకి వచ్చాక మొదటి అంతస్తులోకి వెళ్లిన అధికారులు, యువకులు అక్కడ దాదాపుగా అపస్మారక స్థితిలో ఉన్న 17 మందితో పాటు రెండో అంతస్తు నుంచి టెర్రస్ పైకి వెళ్లి పొగతో ఉక్కిరిబిక్కిరైన నలుగురిని బయటకు తీసుకువచ్చారు. అపస్మారక స్థితిలో ఉన్న 17 మందిని వివిధ ఆస్పత్రులకు తరలించగా వారు చనిపోయినట్లు వైద్యవర్గాలు ప్రకటించాయి.

## అపస్మారక స్థితిలో..సెల్‌ఫోన్ లైట్ వెలుగుతూ..

సహాయ చర్యల సందర్భంగా భవనం మొదటి అంతస్తులోని గదుల్లో అత్యంత హృదయ విదారక దృశ్యాలు కన్పించినట్లు అధికారులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. లోపల నుంచి గడియ పెట్టి ఉన్న ఓ గదిలో ఓ మహిళతో పాటు నలుగురు చిన్నారులు ఒకేచోట పడిపోయి ఉన్నారు. ఇంకో గదిలో మరో నలుగురు చిన్నారులతో పాటు ఉన్న మహిళ ఓ మూలన అపస్మారక స్థితిలో కూర్చుని ఉంది. అయితే ఆమె చేతిలో ఉన్న సెల్‌ఫోన్ లైట్ వెలుగుతూ కన్పించింది. చిన్నారులు కూడా అపస్మారక స్థితిలోనే ఉన్నారు. దొంగల భయంతో భవనం టెర్రస్ పైకి వెళ్లే స్టెయిర్ కేస్‌కు గేటు ఏర్పాటు చేసుకున్న మోడీ కుటుంబీకులు దానికి తాళం వేశారు. మొదటి అంతస్తుకు, రెండో అంతస్తుకు మధ్య ఉన్న గేటుకు తాళం వేయడంతో పొగలో రెండో అంతస్తులో ఉన్న వాళ్లు పైకిగానీ, కిందికి గానీ వెళ్లడానికి వీల్లేకుండా పోయింది.

# సచివాలయంలో చక్కనమ్మలు



తెలంగాణ తల్లి విగ్రహానికి మిస్ వరల్డ్ ఇండియా నందినిగుప్తా సహా శ్రీలంక, సింగపూర్, మలేసియా, నేపాల్, ఇండోనేసియా, ట్యునీసియా సహా 10 దేశాలకు చెందినవారు పుష్పాంజలి ఘటించారు. సచివాలయం లోపలి ప్రాంగణంలో వారికి రాష్ట్ర ప్రభుత్వం తేనేటి విందును ఏర్పాటుచేసింది. మంత్రి జూపల్లి, హైదరాబాద్ నగర ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధానకార్యదర్శి వికాస్‌రాజ్, ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, సీఎం ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరాజు హాజరయ్యారు. జూపల్లి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల అభీష్టం మేరకు తమ ప్రభుత్వం పరిపాలన చేస్తోందన్నారు. తెలంగాణలో మీరు సందర్శించిన పర్యాటక ప్రదేశాల గురించి ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రచారం చేయాలని మిస్‌వరల్డ్ పోటీదారులను కోరారు.

పరిపాలన సౌధం ప్రాంగణంలో కలియదిరుగుతున్న అందగత్తెలు

పాతబస్తీ గుల్జార్‌హౌజ్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాద మృతులకు మిస్ వరల్డ్ పోటీదారులు, మంత్రులు, అధికారులు సచివాలయంలో మౌనం పాటించి నివాళులర్పించారు. సచివాలయం లోపలి ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక పాలసీ గురించి వారికి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏర్పాటుచేసిన డ్రోన్ షోను వీక్షించారు. డ్రోన్లతో సాక్షాత్కారం అయిన తెలంగాణ తల్లి రూపం, తెలంగాణ రైజింగ్ నినాదాన్ని సుందరీమణులు వీక్షిస్తూ అబ్బురపడ్డారు. అంతకుముందు 107 మంది ప్రపంచ సుందరి పోటీదారులు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(టీజీఐసీసీసీ)ను సందర్శించారు. ప్రవేశ ద్వారం నుంచే పోలీసుల అశ్వికదళం ఎస్కార్ట్‌తో వారి పర్యటన ప్రారంభమైంది. రెడ్ కార్పెట్‌పై అందాల భామలకు జాగిలాలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఆహ్వానం పలికాయి. రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న షీటీమ్స్, భరోసా, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, టీ సేఫ్, టీఎస్ కాప్స్, స్మార్ట్ పోలీసు తదితర విధానాలను అధికారులు వివరించారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటు చేసిన గోడలపై మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా పోటీదారులు సంతకాలు చేశారు. ఆయుధాల ప్రదర్శనను తిలకించారు. ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ట్రాన్స్‌జెండర్లతో ఫొటో దిగారు. హైదరాబాద్ సీపీ ఆనంద్, టీజీఐసీసీసీ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి పాల్గొన్నారు.

# గమ్యం చేరని నిఘానేత్రం

(మొదటి పేజీ తరువాయి)

నిఘా అవసరాలకు ఉద్దేశించిన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (ఈఓఎస్-09)ను నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టడంలో రాకెట్ విఫలమైంది. ప్రయోగంలో తొలి రెండు దశలు విజయవంతమైనా మూడో దశలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఇస్రో అమ్ముల పొదిలో కీలక అస్త్రంగా భావించే పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్) విఫలం కావడం అత్యంత అరుదు. ఇస్రో చరిత్రలో శ్రీహరికోట నుంచి జరిగిన ఈ 101 ప్రయోగం అనుకున్న ఫలితం ఇవ్వకపోవడం శాస్త్రవేత్తలను తీవ్రంగా నిరాశపర్చింది. ఈ వైఫల్యం నేపథ్యంలో మరిన్ని ప్రయోగాలు వాయిదా పడే అవకాశాలున్నాయి. 2018-2023 మధ్య ప్రపంచవ్యాప్తంగా 74 శాతం రాకెట్ ప్రయోగాల వైఫల్యానికి ప్రొపల్షన్, స్టేజ్-సపరేషన్ అంశాలే కారణమని గణాంకాలు చెబుతున్నాయి.

**గతి తప్పిన రాకెట్**

శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్-షార్ మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 5.59 గంటలకు పీఎస్ఎల్‌వీ%-%సీ61 రాకెట్ నింగిలోకి దూసు`కెళ్లింది. 110 సెకండ్ల వ్యవధిలో తొలి దశలో 70 కిలోమీటర్లు ఎత్తుకు, 261.8 సెకండ్లలో రెండో దశలో 232 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లింది. 262.9 సెకండ్లకు మూడో దశలో ఘన ఇంధన మోటార్ మండించే సమయంలో రాకెట్ గతి తప్పింది. సరిచేసేందుకు మిషన్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది ప్రయత్నించినా లాభం లేకపోయింది. రాకెట్ సముద్రంలో పడిపోయి ఉంటుందని ఇస్రో రిటైర్డ్ అధికారి ఒకరు చెప్పారు. ప్రయోగం విఫలమైనట్లు ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ ప్రకటించారు. మోటార్ కేస్‌లోని చాంబర్ ప్రెషర్‌లో లోపం తలెత్తినట్లు వెల్లడించారు.

**విచారణకు కమిటీ**

పీఎస్ఎల్‌వీ-సీ61 వైఫల్యానికి కారణాలు తెలిస్తేనే భావి ప్రయోగాల విషయంలో మరిన్ని జాగ్రత్తలకు ఆస్కారముంటుంది. అందుకే ఇస్రో నిపుణులు, ఇంజనీర్లు, సైంటిస్టులు, మిషన్ స్పెషలిస్టులతో తొలుత ఫెయిల్యూర్ అనాలిసిస్ కమిటీ (ఎఫ్ఏసీ)ని వేయనున్నారు. ప్రయోగ డేటాను ఇది క్షుణ్నంగా సమీక్షించి వైఫల్యానికి కారణాలను తేలుస్తుంది. కారణం సాంకేతికమా, మానవ తప్పిదమా, ప్రతికూల వాతావరణం వంటి బాహ్య అంశాలా అనేది నిర్ధారిస్తుంది. అవి పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేస్తుంది.

# మందు బాబులకు బిగ్‌షాక్..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: తెలంగాణలో మందుబాబులకు బిగ్ షాక్ తగిలింది. మద్యం ధరలను ప్రభుత్వం భారీగా పెంచేసింది. మద్యం ధరలను పెంచుతున్నట్లు దుకాణాలకు ఎక్సైజ్ శాఖ సర్క్యులర్ జారీ చేసింది. క్వార్టర్ మద్యం బాటిల్‌పై రూ.10, హాఫ్ బాటిల్‌పై రూ.20, ఫుల్‌బాటిల్‌పై రూ.40 పెంచింది. కాగా, ఇటీవలే బీర్ల ధరలు పెంచేసిన తెలంగాణ సర్కార్.. ఇప్పుడు ఇతర లిక్కర్ ధరలను కూడా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే. కొన్ని బ్రాండ్ల మీదనే ప్రభుత్వం ధరలు పెంచింది. పెరిగిన ధరలు ఈ రోజు అర్ధరాత్రి నుంచి అందుబాటులోకి రానున్నాయి. 2020లో అప్పటి ప్రభుత్వం.. తెలంగాణ స్పెషల్ ఎక్సైజ్ సెస్‌ను ప్రవేశపెట్టింది. మళ్లీ స్పెషల్ ఎక్సైజ్ సెస్‌ను ప్రవేశపెట్టిన క్సైజ్ శాఖ.. మద్యం బాటిళ్లపై సెస్‌ను పెంచింది. స్పెషల్ ఎక్సైజ్ సెస్‌ను ఎక్సైజ్ శాఖ మళ్లీ పునరుద్ధరించింది.




## మండల మహిళా సమైక్య అటెండర్స్ కు వేతనాలు పెంచాలి.

### సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.

మండల మహిళా సమైక్య లో అటెండర్స్ గా 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారందరికీ కనీస వేతనం 18వేలు వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల మహిళా సమైక్య అటెండర్స్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు పులకరం నారాయణ అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండల మహిళ సమైక్య లు ఏర్పడిన నాటి నుండి 20 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అనేక రకాల పనులు చేస్తున్నారు. జిల్లాలో అటెండర్స్ కి 2వేలు నుండి 6వేలు వరకు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ఈ వేతనాలు సరిపోక వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న వీరికి గుర్తింపు కార్డులు, పిఎఫ్ ,ఈఎస్ఐ, ప్రమాద బీమా,యూనిఫాం క్యాజువల్ సెలవులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఉద్యోగ భద్రత కూడా లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే వీరి వేతనాలు పెంచే విధంగా ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల అటెండర్స్ అందరూ పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కూరెళ్ల యాదగిరి, జిల్లా నాయకులు ఉల్లెందుల సైదులు,గుండు సైదమ్మ, బి మణమ్మ,పి మణమ్మ, పాల్గొన్నారు.



## లబ్దిదారులకు చెక్కును అందజేసిన నగర డిప్యూటీ మేయర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 18 : ప్రభుత్వం అందజేసే సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన పలువురికి ఆదివారం డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, “సేఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేద ప్రజలకు వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించి, వారికి భరోసా కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక లక్ష్యాలలో ఒకటిగా కొనసాగుతోందన్నారు. అని తెలిపారు. ఈ సహాయం బాధితుల జీవితాలల్లో ఆశ కలిగించేందుకు తోడ్పడుతుందన్నారు.

## లాలాపేట్ వినోభానగర్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 18 .... లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాలాపేట్ వినోభానగర్ బస్తీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. ఎస్సై గంగాధర్ కథనం ప్రకారం, లాలాపేట్ వినోభానగర్ బస్తీలో ఉండే ముఖేష్ మూర్తి తన ఇంటిపై భాగంలో పెంపుడు కుక్కలను సాదుతున్నాడు. ఈ క్రమంలో ఆయన కుక్కల కోసం కేర్ టేకర్ కావాలని గూగుల్ లో ఆడ్ ఇచ్చాడు. ఈ క్రమంలో ఆయనకు ఫోన్ ద్వార ఓ వ్యక్తి పరిచయం అయి ఇంటికి వచ్చాడు. విధుల్లోకి చేరిన గుర్తు తెలియని వ్యక్తి ఇటీవల మూర్తి ఇంట్లో ఉంటూ కుక్కలను సాదుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం బెడ్ మీదపడుకొని మృతి చెంది. అతను కనిపించాడు. ఈ మేరకు ఇంటి యజమాని ఫిర్యాదుతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని గాంధీకి తరలించారు. మృతుడి అచూకి తెలిసిన వారు పోలీస్ స్టేషన్ లో కలవాలని ఎస్సై గంగాధర్ విజ్ఞప్తి చేశారు.



## సూరన్ గుట్ట ఎల్లమ్మ రోడ్డుకు మోక్షం

### చర్యలు చేపట్టిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 18 :

మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్‌నగర్ నుండి రావిర్యాల వరకు వెళ్లే మార్గంలో ఉన్న సూరన్ గుట్ట ఎల్లమ్మ ఆలయ రోడ్డుకు మోక్షం లభించనుంది. ఈ రోడ్డుపై రోజూ 10,000 నుండి 15,000 వరకు భక్తులు సూర్యగిరి ఎల్లమ్మను దర్శించుకునేందుకు వస్తుండటంతో, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది.గత ప్రభుత్వ హయాంలో రెండు కోట్ల రూపాయలతో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయగా, రోడ్డు అభివృద్ధికి నాలుగు కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేసిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులతో ఆమె, రోడ్డు అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. భక్తులకు భద్రత, రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య ముదిరాజ్, సామ్యూల్ రాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అట్టలతో అద్భుతంగా తెలంగాణ సచివాలయం రూపకల్పన

### 10వ తరగతి విద్యార్థి బాలగోని అక్షయ్ గౌడ్ అపురూప ఆలోచన





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన,పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి అట్టలతో తెలంగాణ సచివాలయం రూపొందించాడు. అచ్చు గుద్దినట్లు అట్ట పెట్టెలతో అత్యద్భుతంగా తీర్చిదిద్దాడు. ప్రత్యేకమైన నిర్మాణ శైలితో కొత్త సచివాలయం తెలంగాణ రాష్ట్రానికి ఓ ఐకన్ మాదిరిగా రూపుదిద్దుకుంది. అలాంటి క్లిష్టమైన సచివాలయం నిర్మాణానికి అట్టలతో నమూనా తయారు చేశాడు బాలగోని అక్షయ్ గౌడ్ అనే విద్యార్థి.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బాలగోని అక్షయ్ గౌడ్..ఘట్కేసర్ మండలం నారపల్లిలోని అంజని స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. వినూత్నంగా ఆలోచిస్తూ.. రోజూ కొంత సమయం కేటాయించి తెలంగాణ సచివాలయం నమూనాను తయారు చేశాడు. ఖాళీగా ఉన్న సమయాలలో సజనాత్మకంగా ఆలోచించే అక్షయ్ గౌడ్.. ఇప్పటికే తాము నివసిస్తున్న ఇంటి నమూనా, పోచారం స్పటిక రామలింగేశ్వర స్వామి వారి ఆలయం ని, ట్రాక్టర్, ట్రక్, జీపులను తయారు చేశాడు. అవి తయారు చేయడంలో నేర్పు రావడంతో.. ఇప్పుడు తెలంగాన సచివాలయం నమూనాను అట్టలతో రూపొందించాడు. అంతేకాదు.. అట్టలతో తెలంగాణ సచివాలయం నిర్మించడంతో పాటు.. రిమోట్ సిస్టంతో లైటింగ్ అమర్చాడు. దుమ్ము ధూళి పట్టకుండా రక్షణ కవచంగా ఫ్రేమ్ ని కూడా తయారు చేశాడు. ఈ నమూనా, రిమోట్ లైటింగ్ సిస్టం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటోంది. అందరి ప్రశంసలు అందుకుంటోంది. అక్షయ్‌గౌడ్ ప్రతిభను స్థానికులు ఎంతగానో కొనియాడుతున్నారు. అటు చదువులోనూ చురుగ్గా ఉండే అక్షయ్‌గౌడ్, ప్రతీ పరీక్షలోనూ క్లాస్ మొదటి లేదా రెండవ ర్యాంక్ సాధిస్తున్నాడు. క్రీడా పోటీల్లోనూ పలు బహుమతులు సాధించాడు. చదువుతో పాటు.. క్రియేటివిటీగా ఆలోచించేందుకు తనకు సహకరిస్తున్న తల్లిదండ్రులు జర్నలిస్ట్ బాలగోని నర్సింహగౌడ్–లక్ష్మి తనకు రోల్ మోడల్ అని అక్షయ్ చెబుతున్నాడు. అలాగే, తమ స్కూల్ చైర్మన్ సామల సందీప్‌రెడ్డి మరియు టీచర్లు అన్ని రకాలుగా తనకు ప్రోత్సాహం అందిస్తున్నారని, మా ఇంటి పక్కన ఉన్న పబ్బ లావణ్య-రమేష్ , పబ్బ మహేష్ విరివిరిగా సచివాలయ నిర్మాణం కు కావలసిన అట్టలను సమకూర్చారని అంటున్నాడు. తనకు మరింత ప్రోత్సాహం అందిస్తే.మరిన్ని సృజనాత్మక ప్రయోగాలు చేయగలుగుతానని ధీమాగా చెబుతున్నాడు. అక్షయ్‌గౌడ్ ప్రతిభకు, సృజనాత్మకతకు, వినూత్నఆలోచనకను అభినందిద్దాం

# ప్రశాంతంగా రేషన్ దుకాణాల డీలర్ల పరీక్ష

### 31 మంది అభ్యర్థులు గైర్హాజరు

### పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్



మిర్యాలగూడ, మే 18:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీ ఉన్న 30 ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధర దుకాణాలకు డీలర్లను ఎంపిక చేసేందుకు గాను ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించారు. పరీక్ష ఉదయం ఉదయం 11 గంటల నుండి 1: 30గంటల వరకు ప్రశాంతంగా జరిగిందని అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్‌మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్‌పర్యవేక్షణలో పరీక్ష పకడ్బందీ ఏర్పాట్లు నడుమ నిర్వహించారు.30 దుకాణాలకు 336 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 305 మంది అభ్యర్థులు పరీక్ష హాజరు కాగా 31 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటలకు పరీక్ష జరగనుండగా సమయానికి అరగంట,10 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ప్రతి అభ్యర్థికి తనిఖీ చేసి పరీక్ష కేంద్రం గదిలోకి పంపించారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేశారు. అభ్యర్థుల మొబైల్ భద్రపరిచేందుకు మరో సెంటర్ ఏర్పాటు చేశారు.తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో పరీక్ష రాసే అవకాశం కల్పించారు, అభ్యర్థులు వినియోగించుకున్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ డిఏఓ శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ తహసిల్దార్ సంతోష్ కిరణ్, మాడుగుల పల్లి తహసిల్దార్ సురేష్, డిప్యూటీ తహసిల్దార్లు రజినీకాంత్, ఎండీ జావేద్, సీనియర్ అసిస్టెంట్ ఎండీ.మతిన్ ఆర్ఐలు టీ రామకృష్ణ, సత్యనారాయణ, వన్ టౌన్ ఏఎస్ఐ భిక్షం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ ఏరియాలో తాగునీటి, రోడ్డు సౌకర్యాలు కల్పించాలి

### సిపిఐ జిల్లా నేత బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ మే 18:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం ఇండస్ట్రియల్ ఏరియాలో కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం వెంకటాద్రిపాలెం జంకుతండ తండా ఇండస్ట్రియల్ ఏరియా సిపిఐ గ్రామ శాఖ మహాసభ అంజనపల్లి రామలింగం అధ్యక్షతన జరిగిన మహాసభలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంకటాద్రిపాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమైనరన్నారు ఇండస్ట్రియల్ వాసులు ప్రతిరోజు పట్టణాలకు పోయి కూలి పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారనీ రెండు నెలల నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ ఒక్కొక్క ఇంటికి 500 నుండి వెయ్యి రూపాయలు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రతిరోజు మిషన్ భగీరథ ద్వారా ఒకటి రెండు బిందెలు వస్తున్నాయి తప్ప ఎక్కువ నీళ్లు రావట్లేదన్నారు. రెక్క ఆడితేనే డొక్కాడే పరిస్థితుల్లో ఉన్న ఇండస్ట్రియల్ వాసులు వందలు వేల రూపాయలు వెచ్చించి నీళ్ళు కొనాలంటే చేసిన కష్టం నీళ్లు కొనడానికే సరిపోతుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామపంచాయతీ యుద్ధ ప్రాతిపదికపైన ట్యాంకర్ల ద్వారా ఇండస్ట్రియల్ వాసులకు నీళ్లు సప్లై చేయాలని, సీసీ రోడ్ల ఇరువైపులా మట్టి పోయలేదు దాని వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు అదేవిధంగా డ్రైనేజ్ వ్యవస్థ లేక వర్షము వచ్చినప్పుడు ఆ నీళ్లు ఎటు పోవాలని తెలియని పరిస్థితి ఉందన్నారు. వెంటనే డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. సిపిఐ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటూ ఇక్కడున్న సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గుడిసేవాసుల సమస్యలు వెంటనే తీర్చాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటం చేస్తామని వారన్నారు. మహాసభలో మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు దాసర్ల దుర్గమ్మ, రాంపంగు బిక్షం, స్వామి, మహిళా సమాఖ్య నాయకులు కోటమ్మ, లీలమ్మ సైదమ్మ, వెంకటయ్య, విజయ్, లక్ష్మమ్మ, మస్తాన్, వంతుకుడి సంధ్య, షేక్ రజియా బేగం, సంపంగి పద్మ, రాశుల తులసి, నాగు, తరికాసిం, చింటూ, ఆలేటి బిక్షమమ్మ పాల్గొన్నారు

# వర్షం నీటితో పలు రోడ్లు జలమయం

### - మక్తలో ఇళ్ల ముందు భారీగా చేరిన నీరు



మియాపూర్ వార్త మిర్రర్ : అకాల కురిసిన భారీ వర్షం కారణంగా మియాపూర్ డివిజన్ లోనీ మాక్తలో నీ పలు వీధులన్నీ ఆదివారం సాయంత్రం కురిసిన వర్షం నీటితో నిండిపోయాయి. ఇన్నాళ్లు అధికారం లో ఉన్న పార్టీలు, అధికారులు చేసిన తప్పిదాలా వల్ల నేడు ప్రజలు అనేక ఇబ్బందులు ఆడుతున్నారనీ గ్రామస్తులు తెలిపారు. వర్షం నీరు సక్రమంగా వెళ్లే దారులను అభివృద్ధి పేరుతో మూసివేశారు. మరికొన్ని డైవర్ట్ చేశారు. ధీంతో వర్షం నీరు ఇళ్లమధ్య లోనే రోడ్లపై జామ్ అయ్యాయి. ధీంతో ఇళ్లలోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఐలపురం రాములు తెలిపాడు. అధికారులు స్పందించి వర్షం నీరు నిలువకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## రామకృష్ణ పురంలో

### ఘనంగా తలాటి రమేష్ నేత పుట్టినరోజు వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 18 మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ తలాటి రమేష్ నేత పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ఆర్ కె పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావ్, పెద్దవూర సైదులు, సాయి జగదీష్, నగేష్ నేత, పాల్గొన్నారు





## పుష్కర స్నానం శరీరాన్ని శుద్ధి చేయడం కాదు,


### మనసును పవిత్రం చేయడమే లక్ష్యం- సూధం శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సరస్వతీ పుష్కరాలు వైభవంగా సాగుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం త్రివేణి సంగమానికి వస్తున్న భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. భాగ్యనగరం వనస్థలిపురం నుంచి సూదం శేఖర్ సాగర్ మిత్రబృందం పుష్కర పుణ్యస్నానాలను చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్వ కాలంలో పుష్కరుడు అనే బ్రా హ్మణుడు శివుని కోసం తపస్సు చేస్తాడట ఆయన భక్తికి మెచ్చి శివుడు ప్రత్యక్షమై ఏదైన వరం కోరుకోమని అడుగు తాడు. అందుకు పుష్కరుడు ఓ దేవా జీవులు చేసిన పాపాల తో నదులన్నీ అపవిత్రమవుతున్నాయి. నదులు పునీతమైతే ప్రజలు సుభిక్షంగా ఉంటారని నా శరీర స్పర్శచే పునీతమ య్యేట్లు వరం ఇవ్వమని కొరుకుంటాడు. అప్పుడు శివుడు, నీవు ఏ నదిలో ప్రవేశిస్తే ఆ నది పుణ్యతీర్థం అవుతుందని, ఆ నదీలో స్నానం ఆచరించిన వారంతా పాప విముక్తులవు తారని వరం ఇచ్చినట్లు పురాణ గాథలు స్పష్టం చేస్తున్నా యి.



## ఘనంగా వనస్థలిపురం డివిజన్ బిజెపి సీనియర్ నాయకుడు జె.రాజేష్ జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్, 18 మే :వనస్థలిపురం డివిజన్ బిజెపి సీనియర్ నాయకుడు జై. రాజేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీ రోడ్ నెంబర్ 5 లోని తన నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు రాజేష్ కుటుంబ సభ్యులు స్నేహితులు తరలివచ్చి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, బిజెపి డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాసరావు, సీనియర్ బిజెపి నాయకుడు విజయ్ కుమార్, చిన్న యాదవ్, వాసు చౌదరి లతో పాటు సీనియర్ బిజెపి నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు హాజరై భారీ కేక్లను కట్ చేయించి రాజేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీ వాసులు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తన స్నేహితుల మధ్య పుట్టిన రోజు వేడుకలను జరుపు కోవడం ఎంతో ఆనందంగా ఉందని, తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు రాజేష్ చెప్పారు.



## ఎన్ఏఎన్ కన్వెన్షన్ లో ఘనంగా బండారి వారి వివాహ వేడుకలు.. పాల్గొన్న..బిసి సంఘం నాయకులు ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :ప్రగతి నగర్ ఎన్ఏఎన్ కన్వెన్షన్ లో బండారి శిరీష, గంగారం యాదవ్ (డీఎస్పీ సిఐడి) కుమారుడు బండారి సమీర్ యాదవ్ కు ఆదిలక్ష్మి వెంకటేశ్వర్ల కూతురు ప్రగాఢ వర్షిత తో వివాహం ప్రగతి నగర్ ఎన్ఏఎన్ లో ఘనంగా వివాహ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలో పాల్గొన్న జర్నలిస్టులు బి.కృష్ణ, నర్సింగ్ రావు, బండి రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, బిసి నాయకులు, కస్తూరి గోపాలకృష్ణ, మధు యాదవ్, రాజు, తదితరులు పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ..నూతన జంట సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీనివాస్ యాదవ్, బండారి ఇందిరా, బండారి దుర్గాప్రసాద్, బండారి రమేష్ యాదవ్ అడ్వకేట్, కుమారులు నితిన్, లోకేష్, రామ్, బండారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు, పాల్గొని సమీర్ యాదవ్, వర్షితని ఆశీర్వదించారు.




## వేసవి వాలీబాల్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన లిఎమ్మెల్యే బిఎల్ఆర్ క్రీడాకారులకు టీ షర్టు, పౌష్టికాహారం అందజేత

మిర్యాలగూడ మే 18:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో బిఎల్ఆర్ బ్రదర్స్ సారధ్యంలో ఎన్వీఆర్ యూత్ చే నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ఉచిత వాలీబాల్ కోచింగ్ పొందుతున్న క్రీడాకారులకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ టీ షర్ట్స్ ఆదివారం అందజేశారు. కోచింగ్ లో పాల్గొన్న పిల్లలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ ఇలాంటి ఉచిత క్యాంపుల ద్వారా ముందుకు వస్తున్న ఎన్విఆర్ యూత్ సభ్యులకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. పిల్లలు క్రీడల్లో పాల్గొనడం వలన పిల్లల్లో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులు క్రీడల్లో ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## లింగమయ్య గుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించిన.. సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 18

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ గ్రామలో ఉన్న లింగమయ్య గుట్టలో ఉన్న స్వామివారికీ కి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి దర్శనంతో పాటు ఆలయ ప్రాంగణ అభివృద్ధిపై ఆమె ప్రత్యేకంగా ఆసక్తి చూపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి మరింత మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న లింగమయ్య గుట్ట లొ పరమేశ్వరుడు కొలువై ఉన్నాడు అని భక్తులు కోరిన కోరికలు తీర్చే మహిమగల దేవుడని అన్నారు. అనంతరం పూజలు పూర్తయిన అనంతరం ఆమె స్థానికులతో మాట్లాడారు, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రతినెల ప్రసవాలు, సర్జరీలు అధికంగా జరగడం గొప్ప విషయం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ మే 18:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వైద్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో నియోజకవర్గం లోని కార్మికులు, పేదలు, పరిసర ప్రాంత ప్రజలు అధికంగా ఏదో ఒక సమస్యతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తుంటారని నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలందిచాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. వైద్యులు ఎవరైనా సమయపాలన పాటించకపోయినాడ్యూటీ సమయంలో హాస్పిటల్ లో లేకపోయిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. పారిశుధ్య పనుల విషయంలో నిత్యం శుభ్రం చేస్తూ హాస్పిటల్ కి వచ్చే ప్రజలకు ఇబ్బందులు రాకుండా చేయాలన్నారు.నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అత్యధికంగా ప్రజలు వస్తుండటం ప్రతీ నెల కొన్ని వందల ప్రసవాలు, సర్జరీలు జరుతున్నాయంటే సామాన్య విషయం కాదని ఈ విషయంలో వైద్యులను అభినందిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతతో పేద ప్రజలకు తమ వైద్య సేవలను అందిస్తూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యం అంటే ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా ఉందనే



విధంగా ఉండాలన్నారు. అనంతరం హాస్పిటల్ అంతా సందర్శించి రోగులు, ప్రజలతో కలసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని హాస్పిటల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో అధికారులు కాంగ్రెస్ నాయకులు, అధికారులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కల్మషం లేని వ్యక్తిత్వం అందరి మంచి కోరే మనస్తత్వం ఉన్న నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి...?

### ప్రజల ఆదరణను ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఓ వర్గం నాయకులు....

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 18

మునుగోడు నియోజకవర్గం ప్రజల గుండెల్లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి అందిస్తున్న అపూర్వ ఆదరణను చూసి కాంగ్రెస్ నాయకులు అసహనానికి లోనవుతున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ విమర్శించారు..తనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ లో పర్యటించిన సందర్భంగా ప్రజల నుండి వచ్చిన విశేష స్పందన రాజకీయంగా తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. షాడో ఎమ్మెల్యేలుగా మారి చౌటుప్పల్ మండలాన్ని అతలాకుతలం చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటూ వ్యవస్థను నిర్వీర్యం చేశారు.అని కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించారు కంపెనీలలో అధికారంతో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు అని పేర్కొన్నారు.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని రోడ్డుమీద తిరగనీయ అనే కాంగ్రెస్ నేతలు అనడం వారి నిరంకుశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడు మళ్ళీ మునుగోడు గడ్డమీద కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవబోతున్నాడు దమ్ముంటే మళ్ళీ మీకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి నేను నిలబెట్టాలి అని వాళ్ళు సవాల్ విసిరారు....కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సబ్ కోర్టును చౌటుప్పల్ మంజూరు చేయిస్తే మళ్లీ వచ్చిన స్పెషల్ కోర్టు కూడా ఈరోజు మీ కాంగ్రెస్ పార్టీ పాలనలో రామన్నపేట లకు బదిలీ అయిందని వాళ్ళ పేర్కొన్నారు.. అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యత విధానాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా వాళ్లు వ్యాఖ్యానించారు. ఎవరు అక్రమంగా సంపాదించారు ఎవరు రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలు వ్యవహరిస్తున్నారో చూద్దాము అంటూ ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు...కూసుకుంట్ల



ప్రభాకర్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు, ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉండే తీరు ఆయనకు వాస్తవికంగా ప్రజల మద్దతు కల్పించిందన్నారు. ఆయన వేసిన రోడ్లు, నిర్మించిన డ్రైనేజీలు, విద్యా, వైద్య రంగాల్లో చేసిన అభివృద్ధి పనుల్ని గుర్తుంచుకుంటూ ప్రజలు ఆయనకు తిరిగి మద్దతు తెలిపిన దృష్ట్యా కాంగ్రెస్ నేతలు అపార్థాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ నేతలు ప్రజల్లో తమకున్న అజమాయిషీని మరిచిపోతూ, ఇతరుల ఎదుగుదలపై అసూయగా మాట్లాడటం తగదని హెచ్చరించారు. ప్రజలు ఎవరి పక్కన ఉన్నారో స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో, నకిలీ ఆరోపణలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించాలనుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, ఉడుగు మల్లేష్, తోర్పునూరి నరసింహ, అల్మాసిపేట కృష్ణ, చిన్నం బాలరాజు, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, తాడూరి శిరీష పరమేష్, కొత్త పర్వతాలు, పెద్దిటి బుచ్చిరెడ్డి,ఢిల్లీ మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 18 ఆదివారం (భానువాసరే ) ఆదివారం సందర్భంగా జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. సూర్య భగవానుని గురించి: సూర్యుడు నవగ్రహాలలో ప్రముఖ గ్రహంగా భావించబడతాడు. ఆయనను ప్రకాశానికి, ఆరోగ్యానికి, విజ్ఞానానికి, పితృబలానికి ప్రాతినిధ్యంగా పరిగణిస్తారు. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారు. ఇంతటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, ధర్మకర్తలు భారతాల సాగర్, దేవదాస్, రాజేష్, అర్చకులు చిలక ముక్కు నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహెూత్సవం...పాల్గొన్న శ్రేణులు

### లింగమయ్య జాతరకు పోటెత్తిన భక్తులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 18

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన లింగమయ్య స్వామి ఆలయంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డిశాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి అంజి రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి వారి సతీమణి గంగాపురం కావ్య కిషన్ రెడ్డి రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి హాజరై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి లింగస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి హాజరైన ప్రముఖులందరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గౌతమి నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ఎల్బీనగర్,18 మే:

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గౌతమీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షులుగా కే. సుధాకర గౌడ్,ఉపాధ్యక్షులుగా పి పి ఆర్ ఆర్ కె రాజు,ఆర్.నారాయణరావు,ప్రధాన కార్యదర్శి కె. కిషన్, కోశాధికారిగా పి. సాయి బాబా,సంయుక్త కార్యదర్శిగా ఎస్. గోపీచంద్, శ్రీహరి రెడ్డి, జి. సుకుమార్, కె.ఆంజనేయులు, ఈ.లోకేశ్ చారి, కార్యనిర్వాహక కార్యదర్శి లుగా కరుణాకర్, పి హెచ్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా కే. భాస్కర్ గౌడ్, జి. జగన్, వి.శ్రీరామ్, జి. ప్రవీణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా ఎన్నికైన, కే. సుధాకర్ గౌడ్ , కే. కిషన్లు మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలుపుతూ కార్యవర్గ సభ్యులు, కాలనీ పెద్దల సహకారంతో గౌతమి నగర్ కాలనీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని చెప్పారు.



## వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 18

చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన నూతన పాలకవర్గ సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మార్కెట్ యార్డులో అభివృద్ధిలో భాగంగా నూతన మార్కెట్ కార్యాలయం భవనం. రైతుల అవసరాల కొరకు 40,000 లీటర్ల వాటర్ ట్యాంక్ సీసీ రోడ్లు, మార్కెట్ నందు రైతుల శ్రేయస్సు కొరకు రైతు బజార్ ఏర్పాటు చేయాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగల్ విండో చైర్మన్ రఘు మారెడ్డి, వెలిమినేడు మండల వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ డైరెక్టర్లు బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, సప్పిడి సంజీవరెడ్డి, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## యంగంపల్లి మాజీ సర్పంచ్ లంకల శ్రీనివాసరెడ్డి మృతి చెందారు.

### - తరలివచ్చిన వివిధ పార్టీల నేతలు,కార్యకర్తలు, ప్రజలు

### - నివాళులర్పించిన ప్రముఖ నాయకులు



కల్వకుర్తి మే 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,లంకల శ్రీనివాస్ రెడ్డి గుండెపోటుతో మరణించడం జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డికి ప్రముఖులు నివాళు లర్పించారు. ఆయన భౌతిక కాయం పై పుష్పగుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. వారు మాట్లాడుతూ తను సర్పంచ్ గా ఆ గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని పార్టీకి తమ సలహాలు సూచనలు తీరని లోటు చేకూర్చిందని,రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రజా ప్రతినిధులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ అంతిమయాత్రలో వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.




## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జెసి అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 18

చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని తనిఖీ చేసిన జెసి అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి తనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, ఎమ్మార్వో హరికృష్ణ, అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..



## నిన్న మెట్రో ఛార్జీలు నేడు మద్యం ధరలు ఇదేనా ప్రజా పాలన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అప్పులను సాకుగా చూపుతూ. ఆర్థికంగా నిలబడేందుకే మెట్రో టికెట్ ధరలు పెంచుతుందని అన్నారు, ప్రజా పాలన నడపడంలో విఫలమై రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు పెంచుతున్నారని ఆరోపించారు, ప్రజలకు మత్తు ఎక్కించి ఖజానా నింపుకోవాలనే ధోరణిలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉంది అని అన్నారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కెసిఆర్ ప్రభుత్వం మీద రాష్టం తాగుబోతుల రాష్టంగా మార్చాడని చెప్పి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రధానంగా మద్యం అమ్మకాల మీదనే రాష్ట్ర ఖజానా నింపుకోవాలని ప్రయత్నిస్తూ ఒకవైపు రేట్లు పెంచుతూ ఇంకోవైపు మద్యం షాపులకు టార్గెట్లు పెడుతూ రాష్ట్రవ్యాప్తంగా బెల్ట్ షాపులు పెంచుడు కిరాణా షాపుల్లో కూడా మద్యం జోరుగా సాగుతున్నాయని తెలిపారు. మరొకవైపుకేంద్ర ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచుతూ నిత్యవసర సరుకుల ధరలు రవాణా చార్జీలు భారీగా పెరుగుతాయని సామాన్యుడి జీవితం అతలాకుతరమవుతుందని తెలిపారు, గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లకు, ఉజ్వల పథకం లబ్ధిదారులకు ఏకంగా రూ.50 పెంచడం దారుణమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరల పెంపుతో పేద మధ్యతరగతి ప్రజలు అవస్థలకు గురవుతారని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు నమ్మి అనుభవించాల్సి వస్తుందని తెలిపారు రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు



## ఘనంగా నాగరాజు జన్మదిన వేడుకలు.

సంస్థాన్ నారాయణపురం. మే 18:( వార్త మిర్రర్)

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు గుండమల్ల నాగరాజు జన్మదిన వేడుకలను మిత్రులందరు ఘనంగా నిర్వహించడం జరిగింది.వేడుకల్లో పాల్గొన్న మిత్రులు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆ భగవంతుని ఆశీస్సులతో కలకాలం జీవించాలని ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చిలువేరుజంగయ్య వార్త మిర్రర్ రిపోర్టర్పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్ కుమార్, మాజీ వార్డు సభ్యులు చిలువేరు శంకర్, ప్రముఖ చిత్ర కళాకారుడు మందుగుల శ్రీనివాస్ ,పత్రికా రిపోర్టర్లు శికిలమెట్ల ప్రభాకర్, వీడెం సాయికిషోర్ నేత, శుభోదయం రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల విద్య కోసం ఏ ఫండ్ బెటర్?

**రాజేశ్.. మ్యూచువల్ ఫండ్స్‌కు కొత్త. తన కుమారుడి ఉన్నత విద్య కోసం రాబోయే 12 ఏండ్లపాటు నెలకు రూ.5వేల చొప్పున పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. అయితే ఏ మ్యూచువల్ ఫండ్ స్కీంను ఎంచుకోవాలో తెలియక సతమతమవుతున్నాడు. ఈ అయోమయం ఒక్క రాజేశ్‌కే కాదు.. విద్య, సొంతిల్లు, రిటైర్మెంట్ ఫండ్ తదితర లక్ష్యాల సాధన కోసం పెట్టుబడి మార్గాలను అన్వేషిస్తున్న ఇంకా ఎందరిదో. మరి మార్కెట్, ఆర్థిక నిపుణులు ఏం చెప్తున్నారో చూద్దాం.**



### ఇది గుర్తుంచుకోండి

ముందుగా మీ పిల్లలను ఏం చదివించాలనుకుంటున్నారో.. దానికి ప్రస్తుతం అవుతున్న ఖర్చెంతో తెలుసుకోవాలి. ఆ మొత్తానికి 6 నుంచి 8 శాతం చొప్పున వార్షిక ద్రవ్యోల్బణం కలపాలి. పన్నులు ఇతరత్రా వ్యయాలనూ లెక్కించి ముందుకెళ్తే మరీ మంచిది. ఉదాహరణకు మీరు కోరుకుంటున్న కోర్సుకు ఇప్పుడు రూ.10 లక్షలు అవుతుందని అనుకుందాం. దీనికి 6 శాతం వార్షిక ద్రవ్యోల్బణాన్ని 12 ఏండ్లకు జోడిస్తే సుమారు రూ.20.12 లక్షలు అవుతుంది. కాబట్టి ఈ మొత్తం కోసం సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) కింద 12 ఏండ్లు ప్రతి నెలా పెట్టుబడిగా మీరు రూ.6,244 పెడితే సహజంగా అందే 12 శాతం ప్రతిఫలంతో ఆశించిన నగదును సమకూర్చుకోవచ్చు. మీరు పెట్టే పెట్టుబడి రూ.8,99,136. రాబడి రూ.11,13,006.58. మొత్తం రూ.20,12,142.58 పొందవచ్చు. ఈ రకమైన రాబడులను అందించే మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మార్కెట్‌లో ప్రస్తుతం చాలానే ఉన్నాయి. అనేక బ్యాంకులు, ఇతరత్రా సంస్థలూ వాటిని అందిస్తున్నాయి. ఒక్కసారి పరిశీలించి, మీకు అనువైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు మార్కెట్ ఒడిదుడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి మీ రిస్క్ ప్రొఫైల్‌నుబట్టి ఓ నిర్ణయం తీసుకోవడం ఉత్తమం. ఇందుకు మార్కెట్ ఎక్స్‌పర్ట్స్, మ్యూచువల్ ఫండ్ సలహాదారులను సంప్రదించడం చాలా మంచిది. తద్వారా మరింత మెరుగైన ఫలితాలను అందుకోవచ్చు. కాగా, కన్జర్వేటివ్ రిస్క్ ప్రొఫైలైతే లార్జ్ క్యాప్ ఫండ్స్‌ను, మాడరేట్ రిస్క్ ప్రొఫైలైతే మల్టీ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌ను ఎంచుకోవడం మేలని మార్కెట్ పండితులు సూచిస్తున్నారు.

# బుల్‌ట్రెండ్‌లోనే మార్కెట్




వడ్డీ రేట్ల తగ్గింపు సంకేతాలతో యూఎస్ ఫెడ్ మరింత బలాన్ని ఇవ్వడంతో నెలరోజులుగా జరుగుతున్న మార్కెట్ ర్యాలీ మరింత స్పీడందుకుంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ-50 ఇండెక్స్ గతవారంలో 488 పాయింట్లు పెరిగి ఆల్‌టైమ్ రికార్డుస్థాయి 21,457 పాయింట్ల వద్ద నిలిచి, వరుసగా ఏడో వారంలో సైతం లాభాలతో ముగిసింది. ఈ వారంలో కూడా బుల్‌ట్రెండ్ కొనసాగుతుందన్న అంచనాల్ని మెజారిటీ టెక్నికల్ అనలిస్టులు వెల్లడించారు. గ్యాప్ అప్ ఓపెనింగ్‌లతోపాటు ఇంట్రాడే ఒడిదుడుకులు తక్కువగా ఉండటం బుల్‌ట్రెండ్ పటిష్ఠతను సూచిస్తున్నదని సామ్కో వెంచర్స్ సీఈవో జిమిత్ మోదీ తెలిపారు. దాదాపు అన్ని రంగాల షేర్లూ ర్యాలీలో పాలుపంచుకోవడం, ముఖ్యంగా ఐటీ, కొన్ని బ్యాంకింగ్ దిగ్గజాలు వేగంగా పెరగడం మరింత అప్‌ట్రెండ్‌కు సంకేతమని రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా చెప్పారు. ర్యాలీని మిస్ అయ్యామన్న ఇన్వెస్టర్ల భావన, అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల నేపథ్యంలో మార్కెట్లో మూమెంటం కొనసాగుతుందని యాక్సిస్ సెక్యూరిటీస్ టెక్నికల్ అనలిస్ట్ రాజేశ్ పాల్వియా అంచనా వేశారు. మార్కెట్ తగ్గుదల కొనుగోళ్లకు అవకాశమని ట్రేడర్లు, ఇన్వెసర్లకు ఎల్‌కేపీ సెక్యూరిటీస్ సీనియర్ టెక్నికల్, డెరివేటివ్ అనలిస్ట్ కునాల్ షా సూచించారు.

### మద్దతు శ్రేణి 21250-21,300

ఆప్షన్ రైటింగ్ యాక్టివిటీ ప్రకారం ఈ వారం నిఫ్టీకి 21250-21,300 శ్రేణి తక్షణ మద్దతు అందించవచ్చని, 21,500-21,600 పాయింట్ల శ్రేణి వరకూ పెరగవచ్చని రాజేశ్ పాల్వియా విశ్లేషించారు. ఈ శ్రేణిని దాటితే 21,800 వరకూ ర్యాలీ జరిగే ఛాన్స్ ఉంటుందన్నారు. పటిష్ఠమైన మూమెంటం నిఫ్టీని 21,700-22,000 పాయింట్ల స్థాయికి నడిపిస్తుందని కునాల్ షా అంచనా వేశారు. స్వల్పకాలిక కరెక్షన్లను క్వాలిటీ షేర్ల కొనుగోలుకు ఉపయోగించుకోవాలని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ అనలిస్ట్ సుభాష్ గంగాధరన్ సూచిస్తూ సమీప భవిష్యత్‌లో మరింత పెరుగుదలను మార్కెట్ టెక్నికల్స్ వెల్లడిస్తున్నాయని వివరించారు.

# 20 నుంచి కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ ప్రీ బుకింగ్స్..

దక్షిణ కొరియా ఆటోమొబైల్ మేజర్ కియా ఇండియా తన ఎస్‌యూవీ కియా సొనెట్ అప్‌డేటెడ్ వర్షన్ కియా సొనెట్ ఫేస్‌లిఫ్ట్ కారును వచ్చే ఏడాది మార్కెట్లో ఆవిష్కరించనున్నది. అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ (అడాస్)తో వస్తున్న కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ ప్రీ బుకింగ్స్ ఈ నెల 20 నుంచి ప్రారంభం అవుతాయి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మారుతి సుజుకి బ్రెజా, హ్యుండాయ్ వెన్యూ, టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ300 మోడల్ కార్లకు గట్టి పోటీ ఇవ్వనున్నది. 2019లో సెల్టోస్, 2020లో కార్నివాల్ ఎంపీవీ తర్వాత కియా మార్కెట్లోకి తెచ్చిన కారు సొనెట్.. కియా మోటార్స్ కార్ల విక్రయాల్లో కీలక భూమిక పోషిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్‌లో గల ప్రొడక్షన్ యూనిట్ ద్వారా సెల్టోస్, కార్నివాల్, సొనెట్ ఆవిష్కరించిన కియా ఇండియా.. సొనెట్ ఫేస్ లిఫ్ట్ కూడా ఇక్కడ నుంచే మార్కెట్లోకి తేనున్నది. తాజా సొనెట్ ఫేస్ లిఫ్ట్ కారు ఎల్ఈడీ లైట్ బార్ కనెక్ట్ టూ టెయిల్ లైట్స్ ఉంటుంది. ఎనిమిది సింగిల్ టోన్ కలర్ ఆప్షన్లలో లభించనున్నది. ఎక్స్ లైన్ వేరియంట్ టూ డ్యుయల్ టోన్ కలర్స్ లో వస్తుంది. ఆలీవ్, వైట్, సిల్వర్, గ్రే, బ్లాక్, రెడ్, బ్లూ, క్లియర్ వైట్, రెడ్ విత్ బ్లాక్ రూఫ్, వైట్ విత్ బ్లాక్ రూఫ్ డ్యుయల్ టోన్ కలర్స్ ఉంటాయి. సొనెట్ ఫేస్ లిఫ్ట్ 10.25 అంగుళాల మెయిన్ టచ్ స్క్రీన్ డిస్ ప్లే, 10.25 అంగుళాల ఎల్ సీడీ డ్రైవర్ డిస్ ప్లే యూనిట్ ఉంటాయి. ఈ కారు 360-డిగ్రీల కమెరా రేర్ వ్యూ, స్మార్ట్ ఎయిర్ ప్యూరిఫికేషన్ సిస్టమ్, సెవెన్ స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్, ఎలక్ట్రిక్ సన్ రూఫ్, కియా కనెక్ట్ స్కిల్ విత్ అమెజాన్ అలెక్సా తదితర ఫీచర్లు ఉంటాయి. ఫార్వర్డ్ కొల్లిషన్ వార్నింగ్ , అవాయిడెన్స్ అసిస్ట్, లేన్ కీప్ అసిస్ట్ వంటి అడాస్ ఫీచర్లతో వస్తోంది కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్. కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ కారు రెండు పెట్రోల్, ఒక డీజిల్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. 1.0 లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజన్ గరిష్టంగా 118 బీహెచ్పీ విద్యుత్, 172 ఎన్ఎం టార్క్, 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ 81 బీహెచ్పీ, 115 ఎన్ఎం టార్క్, 1.5 లీటర్ల సీఆర్డీఐ డీజిల్ ఇంజిన్ గరిష్టంగా 113 బీహెచ్పీ, 250 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఈ కారు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ ఐఎంటీ, సెవెన్ స్పీడ్ %--% డీసీటీ యూనిట్ కలిగి ఉంటాయి.




# పొదుపు ఖాతాపై నిఘా

మనలో చాలామందికి ఒకటి లేదా అంతకన్నా ఎక్కువే సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్స్ ఉంటాయి. వీటిల్లో తరచూ నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్ కూడా ఉండనే ఉంటాయి. ఇంటి కంటే బ్యాంక్ పదిలమని కొందరు.. అవసరమున్నప్పుడు తీసుకోవచ్చు అప్పటిదాకా ఖాతాలో ఉండే నగదుకు వడ్డీ వస్తుందని ఇంకొందరు భావించి డిపాజిట్లు చేస్తూ ఉంటారు. అయితే ఈ పొదుపు ఖాతాల్లో లావాదేవీలకు ముఖ్యంగా డిపాజిట్లకూ ఓ పరిమితి ఉంటుందని మీకు తెలుసా? ఈ పరిమితి దాటితే మీరు ట్యాక్స్ పేయర్ పరిధిలోకి వస్తారని గమనించారా? అసలు ఆదాయ పన్ను (ఐటీ) నియమ, నిబంధనలు ఏం చెప్తున్నాయి. నల్లధనాన్ని నిరోధించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు ఫైనాన్షియల్ రిపోర్టింగ్ స్టేట్‌మెంట్లను సబ్మిట్ చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసిందని ట్యాక్స్ నిపుణులు చెప్తున్నారు. సేవింగ్స్ ఖాతాల్లో నిర్దేశిత మొత్తాన్ని మించి లావాదేవీలు జరిగినైట్టైతే ఆ వివరాలను ఈ స్టేట్‌మెంట్లలో ఆయా సంస్థలు తెలియజేయాల్సి ఉంటుంది. పొదుపు ఖాతాల్లో నగదు వేసినా, తీసినా.. షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు పెట్టినా.. క్రెడిట్ కార్డు ఖర్చులు, విదేశీ కరెన్సీల కొనుగోలు, రియల్ ఎస్టేట్ లావాదేవీలు ఇలా ఏం జరిగినా ఐటీ శాఖకు తెలిసిపోతుంది. రోజులో లక్ష రూపాయలు, ఆర్థిక సంవత్సరంలో 10 లక్షల రూపాయలు ఎవరికైనా చెందిన ఒకటి లేదా అంతకుమించిన సేవింగ్స్ అకౌంట్స్‌ల్లో డిపాజిట్ లేదా విత్‌డ్రా అయితే ఐటీ శాఖకు బ్యాంకింగ్ సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు ఆ వివరాలను తెలియపర్చాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) చెప్తున్నది. అయితే కరెంట్ అకౌంట్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో ఇది వర్తించదు. కరెంట్ ఖాతాకు ఈ పరిమితి రూ.50 లక్షలు, ఆపైనే ఉన్నది. కాగా, ఈ లావాదేవీలకు కారణమైన నగదు ఎక్కడి నుంచి వచ్చిందనేది తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందనే ఆర్బీఐ ఈ పరిమితుల్ని తీసుకొచ్చింది. ఐటీ సెక్షన్ 1962లోని 114ఈ నిబంధన కిందే సేవింగ్స్ ఖాతాల్లోని పరిమితికి మించిన లావాదేవీలను ఐటీ శాఖకు బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు చెప్తున్నాయి. అందుకే 114ఈపై అవగాహన ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అకౌంట్స్ నుంచి జరిగే ఆదాయ, వ్యయాలకు సంబంధించినదే ఈ రూల్. బ్యాంక్ ఖాతా సేవల్ని అందించే ప్రతీ బ్యాంకింగ్ సంస్థ, సహకార బ్యాంకులకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం వర్తిస్తుంది. కాబట్టి నిబంధనలకు విరుద్ధంగా ఏ లావాదేవీని బ్యాంకర్లు, ఎన్‌బీఎఫ్‌సీలు దాచవు. సేవింగ్స్ ఖాతాల్లో మీరు వేసే, తీసే నయాపైసా లెక్కలోకి వస్తుంది.